# ప్రీకాస్ట్‌తో స్మార్ట్ సిటీల నిర్మాణం

**వి.రామనాథ్**



సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వి.రామ్‌నాథ్ తదితరులు

**లబ్బీపేట, జనవరి 17** : ప్రీకాస్ట్‌తో స్మార్ట్ సిటీల నిర్మాణం త్వరితగతిన సాధ్యమవుతుందని ఏపీటిడ్కో వైస్ ఛైర్మన్ వి. రామ్‌నాథ్ తెలిపారు. బృందావన కాలనీలో సంస్థ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాటాడారు. ఈ నెల 19, 20, 21 తేదీల్లో పెప్స్‌కాన్ పేరిట కానూరు సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో పెప్స్‌కాన్ 2018 జాతీయ సదస్సు, ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రీ ఇంజనీర్స్ స్ట్రక్చర్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ సదస్సు జరుగుతుంది. 19వ తేదీ ప్రభుత్వ కార్యదర్శి సి.ఎస్ టక్కర్ ప్రారంభిస్తారని చెప్పారు. 20వ తేదీ ముఖ్యమంత్రి సదస్సులో పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ప్రీ ఇంజనీరింగ్, ప్రీ కాస్ట్ నిర్మాణం నైపుణ్యత వంటి అంశాలను ఈ సదస్సులో వివరిస్తారని తెలిపారు.